ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం.ఇ1/122(1)/2025-ఇ.డి,నెల్లూరు జోన్

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి కార్యాలయము,
జోన్-3, నెల్లూరు: తేది.27-.03.2025.

## టెండరు ప్రకటన

1) గుంటూరు, పల్నాడు మరియు బాపట్ల జిల్లాల లో గల పరిపాలన కార్యాలయములు మరియు ఆఫీసులు (అనగా డిపోలు మరియు యూనిట్లు) లలో టైపు/డాటా ఎంట్రీ (Type/Data Entry) పనులు Computer మీద నిర్వహించుటకు ఔత్సాహిక కాంట్రాక్టర్ల నుంచి ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన చేపట్టుటకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది. సంబంధిత అధీకృత కార్యాలయములు, లేబర్ డిపార్టమెంటు వారు జారీ చేసిన్ లేబరు లైసెన్సు (లేబరు లైసెన్సు నెంబరు మరియు వ్యాలిడిటి) కలిగివ, పి.యఫ్. కోడ్ నెంబరు మరియు వ్యాలిడిటి కలిగి & ఇ.యస్.ఐ. కోడ్ నెంబరు మరియు వ్యాలిడిటి కలిగియుండి, అనుభవం గల మ్యాన్ పవర్ ఏజన్సీలు నిర్వహించు అధీకృత కాంట్రాక్టర్ల వద్ద నుండి ఆర్టీసీ నిర్ణీత ఫారంలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

2) పని స్వభావము: టైపు / డాటా ఎంట్రీ పనులు నిర్వహించుట, పర్యవేక్షణ, సమగ్ర నిర్వహణ, సమర్ధవంతమైన నైపుణ్యము కల వ్యక్తులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన గుంటూరు, పల్నాడు మరియు బాపట్ల జిల్లాల నందలి వివిధ డిపోలు మరియు యూనిట్ల యందు సమకూర్చుట, ప్రతి దినము పనిని నిర్వహించునట్లు ఏర్పాటు చేయుట.

| జిల్లాలు | కావలిసిన వ్యక్తుల సంఖ్య | కోట్ చేయవలసిన కనీసం ప్రతిఫలం (ప్రతి నెలకు) స్టాట్యుటరీ ప్రొవిజన్స అయిన (పి.యఫ్., ఇ.డి.యల్.ఐ.యఫ్., ఇ.యస్.ఐ) మరియు 7% లాభముతో కలిపి | ఇ.యం.డి. మొత్తం రూ. |
|---|---|---|---|
| | | పి.యఫ్. కోడ్ వున్న యెడల (ఒక్కొక్కరికి) | |
| 1)గుంటూరు, 2)పల్నాడు, 3)బాపట్ల | 24 | 16,411-00 | 2,36,318-00 |

3) విద్యార్హతలు:

(i) పి.యు.సి. లేదా ఇంటర్మీడియట్ లేదా తత్సమానమైన పరీక్ష పాసై ఉండుట,

(ii) ప్రభుత్వ టెక్నికల్ బోర్డు ఎగ్జామినేషన్ వారు నిర్వహించిన టైప్ రైటింగ్ ఇంగ్లీషుగాని తెలుగులో గాని హైయ్యరు/లోయరు పాసైయుండి అర్హత పత్రములు కలిగి యున్న

లేదా

కావలసిన కంప్యూటర్ నైపుణ్యము మరియు పరిజ్ఞానము అనగా విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్, ఇంటర్నెట్ వాడకము, ఇంటర్నెట్ బ్రౌజింగ్, e-mails పంపుట మరియు స్వీకరించుట.

కొనసాగింపు..2

(iii) యం.యస్.ఆఫీసు word, యం.యస్.ఆఫీసు ఎక్సల్, యం.యస్.ఆఫీసు పవర్ పాయింట్ తెలిసి ఉండి వాటిని రోజు వారి కార్యక్రమములూ / అప్పగించిన పనులను సులభముగా చేయగలిగిన సామర్ధ్యము కలిగి యుండి, నైపుణ్యము నిర్ధారించు మరియు అనుభవము నిర్ధారించు సర్టిఫికేట్లు ప్రభుత్వ సంస్థల నుండి లేదా అధీకృత సంస్థల నుండి పొంది యుండుట.

4) PF, EDLIF & ESI మరియు లేబరు ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టర్లు యొక్క 7% లాభం మార్జిను కలిపి, ఒక్కొక్క వ్యక్తికి ఒక్కొక్క నెలకు వర్తించు కనీస వేతన చెల్లింపు మొత్తము విలువ ఈ క్రింద విధముగా సూచించడమైనది. (నేటికి అమలులో ఉన్న కనీస వేతనములు చెల్లింపు ఉత్తర్వులు (ప్రభుత్వము మరియు ఆర్టీసి యాజమాన్యము జారీ చేసిన విధముగా)

(ఎ) PF కోడ్ కలిగిన వారు : రూ. 16,411/-

నోట్: పైన తెలిపిన విలువ కన్నా తక్కువ మొత్తమును పేర్కొన్న (quote చేసిన) ఎడల, ఆ కొటేషన్ (quotation) ఆటో మాటిక్ గా అనర్హత అవుతుంది మరియు కొటేషన్ (quotation) ను ఎట్టి పరిస్థితులలో పరిశీలించబడదు.

5) వయస్సు: 18 సంవత్సరములు పైబడి మరియు 65 సంవత్సరములలోపు. (సదరు ప్రతి వ్యక్తి మెడికల్ ఫిట్ నెస్ కలిగి యుండి ప్రభుత్వ మెడికల్ సర్టిఫికేట్ పొందు పరచవలయును)

6) పనిచేయు ప్రదేశములు (డిపో మరియు యూనిట్) టెండర్ ఫారముతో కలిపి ఇవ్వబడును.

---

| | | |
|---|---|---|
| 1. | గుంటూరు, పల్నాడు మరియు బాపట్ల జిల్లాల నందు ఉన్న మా కార్యాలయాలు పూర్తి వివరములకు ఈ నోటిఫికేషన అనుబంధ పత్రములను చూడవలెను | = 24 |
| | మొత్తం | = 24 |

---

7) కాంట్రాక్టు వ్యవధి: 2 (రెండు) సంవత్సరములు కాంట్రాక్టర్ యొక్క పని విదానము సంతృప్తిగా కనబరచిన ఎడల (కాంట్రాక్టు అగ్రిమెంటు 2 సంవత్సరముల కాలములో అన్ని అగ్రిమెంటు నియమ నిబంధనలు సక్రమముగా నిర్వహించి, అమలుపరచి, పని విషయము / చెల్లింపు విషయము, విషయములలో ఫిర్యాదులు అధికారుల నుండి మరియు ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టరు పనిలో పెట్టిన వ్యక్తులు చేయు ఫిర్యాదులు లేకుండా ఉన్న పక్షములో) అగ్రిమెంట్ నిబంధనల మేరకు ఒక సంవత్సరము, నిబంధనలకు లోబడి పొడిగించుకొనుటకు అవకాశము కలదు.

8) టెండరు ఫారము ఖరీదు: దరఖాస్తు ఒక్కంటికి రూ.1,500/- + 270/-(GST-18%) మొత్తం రూ.1,770/- లు.

9)టెండరు ఫారములు లభ్యమవు కాలము: దరఖాస్తు రుసుము చెల్లించిన పిదప తేది. 02.04.2025 నుండి తేది. 17.04.2025 మధ్య డిప్యూటి చీఫ్ పర్సనల్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి కార్యాలయము, ఏ.పి.యస్.అర్.టి.సి., వెలమ సంఘం వీధి, Opp. Govt. Hospital, నెల్లూరు నుండి నిర్ణీత టెండర్ ఫారము / దరఖాస్తును నియమ నిబంధనలు పొందు పరచిన పత్రముతో సహా పొందవచ్చును.

సమయము : అన్ని పని దినములలో ఉదయము 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు.

తేది. 17.04..2025 – 12.00 గంటల వరకు.

కొనసాగింపు..3

10) పూర్తి చేసిన టెండర్ ఫారములను ఒక సీల్డు కవరు నందు వుంచి "ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, ఏ.పి.యస్.ఆర్.టి.సి., నెల్లూరు" వారి కార్యాలయము వద్ద ఉంచిన టెండర్ బాక్సు నందు 17.04.2025 న తేదిన మధ్యాహ్నం 02.00 గంటల లోపు టెండర్ ఫారములను దాఖలు చేయవలెను. టెండర్ బాక్సును ఏ.పి.యస్.ఆర్.టి.సి., ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, నెల్లూరు, వారి కార్యాలయము లో టెండరుదార్ల సమక్షములో, అదే రోజున మధ్యాహ్నం 03.00 గంటలకు తెరువబడును.

11) టెండరుదారు ఫారంతో పాటు చెల్లించవలసిన ధరావత్తు సొమ్మును డిమాండ్ డ్రాఫ్టు రూపంలో డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఏ.పి.యస్.ఆర్.టి.సి., నెల్లూరు వారి పేరిట చెల్లించవలయును.

12) పైన తెలిపిన జెట్ పోర్సింగ్ వర్కు కాంట్రాక్టు కు సంబంధించిన సమాచారము పొందు పరచిన అన్ని "నియమ నిబంధనలు" వివరించు పత్రము టెండరు ఫారము తో పాటు జారీ చేయబడును.

13) ఎట్టి కారణము తెలుపకుండానే ఎట్టి నోటీసు ఇవ్వకుండానే ఏదేని లేదా అన్నిటెండర్లను రద్దు పరచు హక్కు మరియు అంగీకరించు హక్కు కార్పోరేషన్ కు కలదు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
జోన్-3, నెల్లూరు